సాక్షి
నిజామాబాద్
శుక్రవారం । 27 । జనవరి । 2023



సజ్జపై వ్యాపారులదే పైచేయి

రైతులకు సజ్జ పంటపై ఆశించిన ధర రావట్లేదు. వ్యాపారులు ఏకమై ధరను నియంత్రిస్తున్నారు.

- 10లో ▸

వాతావరణం

గరిష్టం/కనిష్టం
32.0 /18.4

ఈదురు గాలులు వీస్తాయి. ఆకాశం నిర్మలంగా ఉంటుంది. రాత్రివేళ చలి తీవ్రత కొనసాగుతుంది.

న్యూస్‌రీల్

ఇందూరు వైభవాన్ని చాటేలా 'కళాభారతి'

- 28న మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా భూమిపూజ
- మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి



సుభాష్‌నగర్ : నగరంలోని పాత కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్మించ తలపెట్టిన 'కళాభారతి' ఆడిటోరియం తుది నమూనాను గురువారం సీఎం కేసీఆర్ ఎంపిక చేశారని మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఇందూరు వైభవాన్ని చాటేలా, ఇక్కడి సాంస్కృతీ సాంప్రదాయాలు ఉట్టి పడేలా కళాభారతి నిర్మాణం చేపడ్తామన్నారు. రూ.50 కోట్లతో నిర్మించే కళాభారతి ఆడిటోరియానికి జనవరి 28న ఉదయం 11 గంటలకు మంత్రి కేటీఆర్ భూమి పూజ చేస్తారన్నారు.

మున్సిపల్ ఎస్ఈగా నర్సింగ్‌రావు



నిజామాబాద్ నాగారం : నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎస్ఈగా నర్సింగ్‌రావు నియమితులయ్యారు. ఇక్కడ ఎస్ఈగా విధులు నిర్వహించిన ఉమామహేశ్వర్ హైదరాబాద్‌కు బదిలీపై వెళ్లారు. అక్కడ నుంచి నర్సింగ్‌రావు బదిలీపై వచ్చారు. నర్సింగ్‌రావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. అనంత రం మేయర్ నీతూకిరణ్, మున్సిపల్ కమిషనర్ చిత్రమిశ్రాను మర్యాదపూర్వకంగా కలిశారు.

ఎంఈగా మురళీ మోహన్‌రెడ్డి

మున్సిపల్ ఇంజినీర్‌గా మురళీమోహన్‌రెడ్డి విధుల్లో చేరారు. ఇప్పటివరకు ప్రజారోగ్య శాఖలో ఈఈగా పనిచేస్తున్న మురళీమోహన్‌రెడ్డి ఇన్‌చార్జి మున్సిపల్ కార్పొరేషన్ ఇన్‌చార్జి ఎంఈగా విధులు నిర్వహిస్తున్నారు. పూర్తిస్థాయి మున్సిపల్ ఇంజినీర్‌గా ఉన్నతాధికారులు బాధ్యతలు అప్పగించారు.

డీసీపీ అరవింద్ బాబు బదిలీ



ఖలీల్ వాడి : నిజామాబాద్ కమిషనరేట్ పరిధిలోని డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ డి.అరవింద్ బాబు బదిలీ అయ్యారు. బుధవారం రాత్రి తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 60 మంది ఐపీఎస్‌ల బదిలీ జరిగింది. అరవింద్ బాబును కరీంనగర్ కమిషనరేట్‌కు బదిలీ చేశారు. ఈయన స్థానంలో ఎవరిని కేటాయించలేదు. గతంలో పనిచేసిన డీసీపీ ఉషావిశ్వనాథ్ స్థానంలో ఎవరు జాయిన్ కాలేదు. కమిషనరేట్లో రెండు డీసీపీ పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

సొంతగూటికి 42 మంది టీచర్లు!

- స్పౌజ్ కేసులో ప్రభుత్వ నిర్ణయం

సాక్షి, కామారెడ్డి: నిజామాబాద్ జిల్లా నుంచి 317 జీవో ద్వారా కామారెడ్డి జిల్లాకు బదిలీ అయిన వారిలో 42 మందిని స్పౌజ్ కేసులో భాగంగా తిరిగి సొంత జిల్లాకు పంపుతూ పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ దేవసేన గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలోని పాత పదమూడు జిల్లాల్లో వేలాది మంది టీచర్లు సొంత జిల్లాకు పంపాలని పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తున్న విషయం తెలిసిందే. అయితే ప్రభుత్వం స్పౌజ్ కేసులో మాత్రమే సొంత జిల్లాలకు పంపుతూ నిర్ణయం తీసుకుంది.



అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు

- అబ్బురపర్చిన చిన్నారుల నృత్యాలు
- కలెక్టరేట్ ప్రాంగణంలో అంబురమంటిన సంబురం

సుభాష్‌నగర్ : గణతంత్ర వేడుకల సందర్భంగా కలెక్టరేట్ ఆవరణలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరింపజేశాయి. ఎదనిండా దేశభక్తి భావాన్ని నింపుకుని తమ ప్రదర్శనలతో గణతంత్ర దినోత్సవ వేడుకలకు వన్నెలద్దారు. ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలకు చెందిన బాలబాలికలు మేరా భారత్ మహాన్ గేయంపై చూడచక్కని నృత్య రీతులను అలవోకగా ప్రదర్శిస్తూ ఔరా అనిపించారు. వందేమాతరం గేయంపై వసుధ ఇంపీరియల్ పీపుల్ స్కూల్ విద్యార్థులు, ధరణీ దండాలమ్మ గీతంపై అభ్యాస హైస్కూల్ చిన్నారులు, శాంతినికేతన గీతం.. ఇది సబర్మతీ సంకేతం' గేయంపై విజయ్ హైస్కూల్ బాలబాలికలు ఏకరూప దుస్తులు ధరించి తమ అభినయంతో అలరింపజేశారు. ఇందల్వాయి కేజీబీవీ విద్యార్థినులు 'చూడాచక్కాని తల్లి... చుక్కల్లో జాబిల్లి' జానపద గేయంపై చేసిన నృత్య ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా చిన్నారులను కలెక్టర్‌తో పాటు అతిథులు, జిల్లా ఉన్నతాధికారులు వారి వద్దకు వెళ్లి ప్రత్యేకంగా అభినందించారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను కలెక్టర్, అతిథులు తిలకించారు. వేడుకల్లో అధికారులు, సిబ్బంది,స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.





జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో జాతీయ పతాకానికి వందనం చేస్తున్న జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, సీపీ నాగరాజు తదితరులు

సర్వతోముఖాభివృద్ధి

- ఆరు వేల ఎకరాల ఆయిల్‌పాం సాగు లక్ష్యం
- కంటి వెలుగులో 12 లక్షల మందికి పైగా పరీక్షలు
- శరవేగంగా 'మన ఊరు–మన బడి' పనులు
- ధరణి పార్ట్–బిలో 24,107 దరఖాస్తులకు మోక్షం
- గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ నారాయణరెడ్డి



సుభాష్‌నగర్ : జిల్లా అన్నిరంగాల్లో అభివృద్ధిలో ముందంజలో ఉందని, ప్రభుత్వఫలాలు అర్హులందరికీ అందించడంలో అధికార యంత్రాంగం సఫలీకృతమైందని కలెక్టర్ సి నారాయణరెడ్డి పేర్కొన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో నిర్వహించిన గణతంత్ర దిన వేడుకల్లో ఆయన మాట్లాడారు. కలెక్టర్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు, పుర ప్రముఖులు కలెక్టర్‌ను కలిసి పరస్పరం గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు కలెక్టర్ ప్రశంసాపత్రాలు అందజేశారు. అనంతరం వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి కీలకోపన్యాసం చేశారు. జిల్లాలో యాసంగి సీజన్‌లో 5.12 లక్షల ఎకరాల సాగు అంచనా కాగా, ఇప్పటివరకు 4.02 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగుచేశారని కలెక్టర్ తెలిపారు. రైతులకు అవసరమైన ఎరువులు అందుబాటులో ఉంచామన్నారు. అలాగే ఈ యేడాదికిగాను 6వేల ఎకరాల్లో ఆయిల్‌పాం సాగు లక్ష్యం కాగా, 2360 ఎకరాల్లో రైతులు సాగుచేశారని పేర్కొన్నారు. చేపూర్‌లో 5.50 లక్షల ఆయిల్‌పాం మొక్కలతో నర్సరీ ఏర్పాటు చేశామన్నారు. మొక్కలతోపాటు బిందు సేద్యం పరికరాలు సబ్సిడీపై, నాలుగేళ్ల వరకు అంతర పంటల సాగు కోసం రూ.4200 చొప్పున రైతులకు అందజేస్తున్నామని వివరించారు.

పంచాయతీలు, మున్సిపాలిటీలకు నిధులు..

2022–23 సంవత్సరానికి సంబంధించి డిసెంబర్ వరకు 15వ ఆర్థికసంఘం నిధుల కింద రూ.29.44 కోట్లు, ఎస్ఎఫ్‌సీ కింద రూ.23.02 కోట్లు గ్రామపంచాయతీలకు విడుదల చేశామన్నారు. పల్లె ప్రగతి అభివృద్ధి, పారిశుధ్య నిర్వహణ, రక్షిత మంచినీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ, హరితహారం, ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. గ్రామపంచాయతీలు దాతల సహకారంతో 141 వైకుంఠ రథాలు, 48 ఫ్రీజర్లను సమకూర్చామన్నారు. పట్టణ ప్రగతి కింద నిజామాబాద్ కార్పొరేషన్ సహా మూడు మున్సిపాలిటీలకు రూ.130.06 కోట్లు మంజూరు చేశామన్నారు. ఇటీవల ఎస్‌డీఎఫ్ కింద రూ.100 కోట్లు కళాభారతి, ఇతర అభివృద్ధి పనులకు సీఎం కేసీఆర్ ప్రకటించారన్నారు. టీయూఎఫ్ఐడీసీ పథకం కింద మరో రూ.75 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు.

48,413 మందికి కంటి పరీక్షలు

జిల్లాలో రెండో విడత కంటివెలుగు కార్యక్రమం కింద ఇప్పటివరకు 48,413 మందికి పరీక్షలు చేశారని కలెక్టర్ నారాయణరెడ్డి తెలిపారు. సుమారు 12 లక్షల మంది 18 ఏళ్లకు పైబడిన వారందరికీ కంటి పరీక్షలు నిర్వహిస్తామన్నారు. 8 మంది సభ్యులతో కూడిన 74 బృందాలు మొత్తం 676 కంటి వెలుగు శిబిరాలు నిర్వహించేలా ప్రణాళికతో ముందుకు సాగుతున్నామన్నారు. 10,710 మందికి దగ్గరి చూపు కోసం కళ్లద్దాలు పంపిణీ చేయగా, 7946 మందికి దూరపు చూపు కోసం కళ్లద్దాల తయారీకి ఆర్డర్ చేశామని తెలిపారు.

జిల్లాలో మన ఊరు–మనబడి పథకంలో మొదటివిడతలో ఎంపిక చేసిన 108 పాఠశాలల్లో పనులు కొనసాగుతున్నాయని, 59 పాఠశాలలను మోడల్‌గా ఎంపిక చేసి త్వరలోనే ప్రారంభించేలా పనులు శరవేగంగా జరుగుతున్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాకు 15,195 డబుల్‌బెడ్‌రూం ఇండ్లు మంజూరు కాగా, అందులో 10,741 ఇండ్లు పురోగతిలో ఉన్నాయని, రూ.299 కోట్లు ఖర్చు చేశామని వివరించారు. 7057 ఇండ్లు పూర్తయ్యాయన్నారు. దళిత బంధు కింద జిల్లావ్యాప్తంగా 550 మంది లబ్ధిదారులకు రూ.10లక్షలు మంజూరు చేసి, ఉపాధి కల్పించామని తెలిపారు. ధరణి పోర్టల్‌లో ఇప్పటి వరకు 54,533 రిజిస్ట్రేషన్లు, 4397 నాలా, 8830 సక్సెషన్స్, 8809 పెండింగ్ మ్యుటేషన్లు, 219 పార్టిషన్ కేసులు చేసి పాస్‌పుస్తకాలు జారీ చేశామన్నారు. అలాగే పార్ట్–బిలో ఉన్న భూములకు సంబంధించి 26,595 దరఖాస్తులు రాగా, 24107 పరిష్కరించామని, 2488 దరఖాస్తులు పురోగతిలో ఉన్నాయని వివరించారు. జిల్లాలో నాయి బ్రాహ్మణ, రజక కుల వృత్తుల వారికి ఉచిత విద్యుత్ పథకం కింద చిత విద్యుత్‌ను అందిస్తున్నామన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్‌శాఖ పకడ్బందీగా చర్యలు చేపడుతోందన్నారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నారని పోలీస్ యంత్రాంగానికి కలెక్టర్ అభినందనలు తెలియజేశారు. ప్రభుత్వం చేపట్టిన అన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరవేయడంలో సహకరించిన ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రతిఒక్కరికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్ రావు, ఎమ్మెల్సీ రాజేశ్వర్, మేయర్ నీతూకిరణ్, జడ్జి కె సునీత, పోలీస్ కమిషనర్ కేఆర్ నాగరాజు, నుడా చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, చిత్రామిశ్రా, అధికారులు పాల్గొన్నారు.

రూ.1204.36 కోట్లతో ధాన్యం సేకరణ

2022–23 వానాకాలం సీజన్‌లో రూ. 1204.36 కోట్లతో ధాన్య సేకరణ చేశామని కలెక్టర్ తెలిపారు. 467 కొనుగోలు కేంద్రాల ద్వారా 5.85 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం 79077 మంది రైతుల నుంచి సేకరించామన్నారు. 4,05,314 ఆహారభద్రత కార్డుల ద్వారా బియ్యం పంపిణీ కొనసాగుతోందని, గత నెల వరకు 10 కిలోల చొప్పున పంపిణీ చేశామన్నారు.



ప్రదర్శన ఇస్తున్న విద్యార్థిని

అర్హులందరికీ పింఛన్లు..

జిల్లా వ్యాప్తంగా 2,77,706 మందికి వృద్ధాప్య, వితంతు, చేనేత, గీత, బీడీ కార్మికులు, తదితర పింఛన్లకు రూ.57.96 కోట్లు ప్రతినెలా పంపిణీ చేస్తున్నామని కలెక్టర్ వివరించారు. 21,786 సంఘాలకు రూ.1227.62 కోట్లు లక్ష్యం కాగా, 15753 సంఘాలకు బ్యాంకు లింకేజీ ద్వారా రూ.926.90 కోట్లు రుణాలు అందించామన్నారు. ఈయేడాదిలో 1,68,353 కుటుంబాలకు పని కల్పించామని, గ్రామీణాభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ గోదాములు, గ్రామపంచాయతీలు, అంగన్‌వాడీ భవనాలు, రైతు వేదికలు, సీసీ రోడ్లు, డ్రైయినేజీల నిర్మాణం చేపడుతున్నామన్నారు.





గణతంత్ర వేడుకల్లో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన



పిరమిడ్ ఆకారంలో ప్రదర్శన

ఆహ్లాదంగా 'ఎట్ హోమ్'

- కలెక్టర్ నివాసంలో తేనీటి విందుకు హాజరైన అధికారులు
- స్వాతంత్ర్య సమరయోధులకు సత్కారం

సుభాష్ నగర్ : గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని గురువారం సాయంత్రం కలెక్టర్ నారాయణరెడ్డి అధికారిక నివాసంలో ఏర్పాటు చేసిన 'ఎట్ హోం' కార్యక్రమం ఆహ్లాదభరితంగా సాగింది. జిల్లా కలెక్టర్ ఆహ్వానం మేరకు ఆయా శాఖల అధికారులతో పాటు జిల్లా జడ్జి కె.సునీత, పోలీస్ కమిషనర్ కేఆర్.నాగరాజు, అదనపు కలెక్టర్లు బి.చంద్రశేఖర్, చిత్రామిశ్రా, తదితరులు తేనీటి విందుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా మెజీషియన్ రంగనాథ్ ప్రదర్శనలు ఇచ్చారు. ప్రముఖ కళాకారులు శేఖర్ అన్నమయ్య కీర్తనలతో అలరింపజేశారు. చిన్నారులు సమన్విత, ప్రవళి, సహస్ర నృత్యాలు, గేయాలు మంత్రముగ్ధులను చేశాయి. సద్గురునాథ్ వినసొంపుగా అన్నమయ్య కీర్తనతో కూడిన వేణుగానంతో ఆకట్టుకున్నారు.

ఈ సందర్భంగా పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. స్వాతంత్ర్య సమరయోధులకు, వారి కుటుంబీకులకు కలెక్టర్ చేతుల మీదుగా శాలువాలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. రెండు గంటల పాటు ఎంతో ఉల్లాసంగా ఎట్ హోమ్ కార్యక్రమం జరిగింది.

కలెక్టర్ మాట్లాడుతూ, గణతంత్ర వేడుకల స్ఫూర్తిగా మరింత ధృడనిశ్చయంతో ముందుకు సాగుదామని అధికారులకు మార్గనిర్దేశం చేశారు. జిల్లాప్రగతికి అధికారులంతా తోడ్పాటునందిస్తున్నారని, ఇదేతరహాలో సమన్వయంతో ముందుకు వెళ్దామన్నారు.



స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాలకు సన్మానం



నృత్యం చేస్తున్న చిన్నారి



మాట్లాడుతున్న కలెక్టర్ నారాయణ రెడ్డి



విద్యార్థిని ప్రదర్శన

ఎమ్మెల్యేల్లో నిఘా గుబులు

- పనితీరు, ప్రజల్లో ఉన్న అభిప్రాయంపై ఆరా తీస్తున్న ఇంటెలిజెన్స్
- ప్రజాసంబంధాలు, కింది స్థాయి నాయకులతో సఖ్యతపై వివరాల సేకరణ
- టికెట్లు ఆశిస్తున్న వారసులపైనా దృష్టి

సాక్షి ప్రతినిధి, నిజామాబాద్ : ఎన్నికల వేడి మొదలైన నేపథ్యంలో పార్టీ ఎమ్మెల్యేల పనితీరుపై ఇప్పటికే వివిధ విడతల్లో అధినేత కేసీఆర్ పలు సర్వేలు చేయించారు. తాజాగా ఎమ్మెల్యేలకు సంబంధించి ప్రతి వ్యవహారంపై నిఘా వర్గాల ద్వారా ఎప్పటికప్పుడు సమాచారం సేకరిస్తున్నారు. నియోజకవర్గాల్లో పర్యటనలు, ప్రజలతో సంబంధాలు, ఎమ్మెల్యేలపై ప్రజల్లో ఉన్న అభిప్రాయం తదితర అంశాలను క్షుణ్ణంగా సేకరిస్తున్నట్లు తెలుస్తోంది. ఎమ్మెల్యేల ఇళ్లు, క్యాంపు కార్యాలయాల వద్ద పరిస్థితులను నిఘా సిబ్బంది నిరంతరం పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు డీజీకి చేరవేస్తున్నారు. మండలాలు, గ్రామాలకు చెందిన నేతలతో సంబంధాలు, సఖ్యత, ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలపై స్పందిస్తున్న తీరు గురించి పూర్తి వివరాలు తెలుసుకుంటున్నారు. మరోవైపు ఎమ్మెల్యేల అనుచరులు, మండల స్థాయిలో నాయకులు క్షేత్రస్థాయిలో ఎలా ఉంటున్నారు.. ఏవైనా వివాదాల్లో తలదూర్చినప్పుడు ఏవిధంగా వ్యవహరిస్తున్నారనే అంశాలను సేకరిస్తున్నట్లు తెలుస్తోంది. వివాదాస్పద అంశాల్లో పరిధి దాటుతున్న అనుచరుల పట్ల ఎమ్మెల్యేలు ఏవిధంగా స్పందిస్తున్నారు.. అంశాలను ఇంటెలిజెన్స్ సిబ్బంది రాజధానికి చేరవేస్తున్నారు. భూవివాదాలు, సెటిల్‌మెంట్లలో నాయకుల విషయంలో ఎమ్మెల్యేలు ఎలా వ్యవహరించారని పూర్తి వివరాలు సేకరించి క్రోడీకరిస్తున్నారు.

✤ నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే, ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్దన్ కుమారుడైన ధర్పల్లి జెడ్పీటీసీ సభ్యుడు బాజిరెడ్డి జగన్, బాన్సువాడ నుంచి ప్రాతి నిధ్యం వహిస్తున్న శాసనసభ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి కుమారుడైన డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి వచ్చే ఎన్నికల్లో ఆయా ని యోజకవర్గాల నుంచి బరిలోకి దిగేందుకు సిద్ధంగా ఉన్నారు. వారి పనితీరు, ప్రజలతో సంబంధాల విషయమై ఇంటెలిజెన్స్ వర్గాలు ఆరా తీస్తున్నాయి.

✤ వచ్చే ఎన్నికల్లో సిట్టింగులకే టిక్కెట్లు ఇస్తానని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించినప్పటికీ వివధ రకాల సర్వే లు, మారుతున్న పరిణామాల నేపథ్యంలో కొన్ని మార్పులు చేస్తారనే ప్రచారం సాగుతోంది. తీవ్ర వ్యతిరేకత ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేల విషయమై జంబ్లింగ్ చేయనున్నట్లు తెలుస్తోంది. ఒకరిద్దరు ఎమ్మెల్యేలను ప్రాతినిధ్యం వహిస్తున్న చోటు నుంచి కాకుండా మరో స్థానంలో బరిలోకి దించేందుకు సైతం కేసీఆర్ ఆలోచన చేస్తున్నట్లు సమాచారం.



క్లుప్తంగా

3లోపు డిగ్రీ పరీక్ష ఫీజు చెల్లించాలి

తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీ పరిధిలో డిగ్రీ మొదటి సంవత్సరం 1వ సెమిస్టర్ రెగ్యులర్ పరీక్ష ఫీజును ఫిబ్రవరి 3లోపు చెల్లించాలని కంట్రోలర్ ప్రొఫెసర్ అరుణ ఒక ప్రకటనలో తెలిపారు. రూ.100 అపరాధ రుసుముతో ఫిబ్రవరి 4వరకు పరీక్ష ఫీజు చెల్లించే అవకాశం ఉందని తెలిపారు.

6లోపు పీజీ పరీక్ష ఫీజు..

తెలంగాణ యూనివర్సిటీలో పీజీ (రెండు సంవత్సరాలు), ఇంటిగ్రేటెడ్ పీజీ (ఐదు సంవత్సరాలు) కోర్సుల 3వ, 5వ సెమిస్టర్ రెగ్యులర్ థియరీ, ప్రాక్టికల్ పరీక్ష ఫీజును ఫిబ్రవరి 6లోపు చెల్లించాలని కంట్రోలర్ ప్రొఫెసర్ అరుణ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఏ, ఎంఎస్‌డబ్ల్యూ, ఎంకామ్, ఎమ్మెస్సీ, ఐదు సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ అప్లయిడ్ ఫార్మాస్యూటికల్ కెమిస్ట్రీ కోర్సుల సబ్జెక్టులకు రూ.500లు, ఎంబీఏ, ఐఎంబీఏ, ఎంసీఏ కోర్సుల సబ్జెక్టులకు రూ.800లు, ఎల్‌ఎల్‌బీ, ఎల్‌ఎల్‌ఎం, ఐదు సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ అప్లయిడ్ ఎకనామిక్స్ కోర్సుల సబ్జెక్టులకు రూ.600ల చొప్పున ఫీజు చెల్లించాలన్నారు. అలాగే రూ.100అపరాధ రుసుముతో 13వరకు ఫీజు చెల్లించవచ్చన్నారు. అలాగే మొదటి సెమిస్టర్స్ రెగ్యులర్ థియరీ, ప్రాక్టికల్ పరీక్షల ఫీజును 6లోపు, రూ.100 అపరాధ రుసుంతో 13వరకు చెల్లించాలన్నారు. ఈ విషయాన్ని తెయూ పరిధిలోని అన్ని అనుబంధ పీజీ కళాశాలల ప్రిన్సిపాల్స్, విద్యార్థులు గమనించాలని ఆమె కోరారు. మరిన్ని వివరాలకు తెలంగాణ యూనివర్సిటి వెబ్‌సైట్ www. telanganauniversity. ac. inను సందర్శించాలని సూచించారు.

పీపీకి ప్రశంసాపత్రం అందజేత



పీపీ రవిరాజ్‌కు ప్రశంసాపత్రం అందజేస్తున్న హైకోర్టు న్యాయమూర్తి

ఖలీల్‌వాడి: నిజామాబాద్ సెషన్స్ కోర్టు పబ్లిక్ ప్రాసికూటర్ పిడుగు రవిరాజ్ గురువారం హైకోర్టు జడ్జి విజయసేన్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్నారు. హైదరాబాద్ లో రాష్ట్రస్థాయి పబ్లిక్ ప్రాసికూటర్ల సమావేశం నిర్వహించగా, విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన రవిరాజ్ ప్రశంసాపత్రం అందుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ వైజయంతి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఏడుగురికి గాయాలు

నవీపేట: నవీపేట శివారులోని బాసర రహదారిపై గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఏడుగురికి గాయాలైనట్లు గ్రామస్థులు తెలిపారు. నవీపేట నుంచి బాసర వైపు వెళ్తున్న కారును ఎదురుగా వచ్చిన మరో కారు ఢీకొనడంతో ప్రమాదం జరిగిందన్నారు. రెండు కార్ల ముందు భాగాలు పాక్షికంగా దెబ్బతిన్నాయి. కార్లలో ప్రయాణిస్తున్న ఏడుగురికి స్వల్ప గాయాలయ్యాయని పేర్కొన్నారు. ఈ విషయమై పోలీసులను సంప్రదించగా తమకెలాంటి ఫిర్యాదు రాలేదన్నారు.

చికిత్స పొందుతూ వృద్ధుడి మృతి

సాక్షి, కామారెడ్డి: కామారెడ్డిలోని ఎన్జీవోస్ కాలనీలో ఇటీవల జరిగిన వాషింగ్ మిషన్ పేలుడు ఘటనలో ఓ వృద్ధుడు తీవ్రంగా గాయపడగా.. గురువారం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. వివరాలు ఇలా.. కాలనీకి చెందిన రాజూరి బాలయ్య(75) ఇంట్లో ఈ నెల 20న సాయంత్రం వాషింగ్ మిషన్ పేలింది. ఈప్రమాదంలో బాలయ్య, అతడి భార్య తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే వారికి ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ బాలయ్య మృతిచెందాడు.

ఉత్తమ సేవలకు ప్రశంసలు



కలెక్టర్ నారాయణరెడ్డి, జిల్లా జడ్జి సునీత చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకుంటున్న అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్.. అదనపు కలెక్టర్ చిత్రామిశ్రా



నిజామాబాద్ జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్‌లో గురువారం గణతంత్ర దిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కార్యాలయ ప్రాంగణంలో కలెక్టర్ జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం విధుల్లో ఉత్తమ సేవలు అందించిన పలువురు అధికారులు, ఉద్యోగులకు కలెక్టర్ నారాయణరెడ్డి, జడ్జి కుంచాల సునీత ప్రశంసాపత్రాలను అందజేశారు. వేడుకల్లో భాగంగా జిల్లాలోని పలు పాఠశాల, కళాశాలల విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు చేశారు.

–సాక్షి నెట్‌వర్క్ నిజామాబాద్



తిరుమల ప్రసాద్, డీపీవో, నిజామాబాద్ | శ్రీనివాసరావు లీడ్ బ్యాంక్ మేనేజర్ | రతన్ రాథోడ్, చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ | రాజేశ్వర్‌రెడ్డి ఆర్‌అండ్‌బీ ఎస్‌ఈ | చందర్‌నాయక్ డీఆర్‌డీవో | రమేష్, ఏడీ ఎస్సీ కార్పొరేషన్ | దుర్గాప్రసాద్ జిల్లా విద్యాశాఖాధికారి | రేణుకా చౌహాన్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ | వేణుగోపాల్, ఆర్మూర్ తహసీల్దార్ | సతీష్‌రెడ్డి, మెండోరా తహసీల్దార్ | సయ్యద్ సాజిద్‌అలీ, నవీపేట్ ఎంపీడీవో



ప్రసాద్‌రావు, ఐకేపీ ఏపీఎం | శ్యాంకుమార్, డీసీపీ, నిజామాబాద్ కార్పొరేషన్ | ఆనంద్‌సాగర్, డీఈఈ నిజామాబాద్ కార్పొరేషన్ | లక్ష్మీనారాయణ, డీఈఈ నిజామాబాద్ కార్పొరేషన్ | సాజిద్ అలీ, హెల్త్ ఆఫీసర్ నిజామాబాద్ కార్పొరేషన్ | కుమార్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ | జగదీష్, ఫార్మాసిస్టు జిల్లా ఆస్పత్రి బోధన్ | ఎంఏ రహీమ్, వైద్యుడు జిల్లా ఆస్పత్రి బోధన్ | డాక్టర్ శివకుమార్ డీసీహెచ్‌ఎస్ | నవీన్‌రెడ్డి, డీపీవో డీసీహెచ్‌ఎస్ | స్రవంతి, గైనకాలజిస్ట్ ఏరియా ఆస్పత్రి ఆర్మూర్



శంకర్, సూపరింటెండెంట్ వ్యవసాయ శాఖ | వాజిద్ హుస్సేన్ ఏడీఏ | రాజేశ్వర్, డీఈఈ పంచాయతీరాజ్ | దయాకర్, డీఏవో ఆర్‌అండ్‌బీ | నాందేవ్, డీఈఈ ఆర్‌అండ్ బీ | జావీద్, సూపరింటెండెంట్ ఎస్సీ కార్పొరేషన్ | సౌందర్య, సీడీపీవో | సాయికృష్ణ, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ | ఖాజా కుత్బుద్దీన్, వర్ని ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ | మధు లీడింగ్ ఫైర్‌మన్ | వెంకటేశ్వర్లు, ఆర్‌ఐ ఏడో బెటాలియన్



అజహరుద్దీన్, ఏఆర్‌ఎస్సై ఏడో బెటాలియన్ | సాయికుమార్ డిప్యూటీ జైలర్ | శ్రీనివాస్, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ | షహబాజ్ హాజీ, సీనియర్ అసిస్టెంట్, ఆర్‌టీఏ ఎండీ | కిషోర్ కుమార్, హరిత హోటల్ మేనేజర్ | రవికుమార్ ఇరిగేషన్ ఏఈ | బలరాం ఇరిగేషన్ డీఈఈ | షేక్ జాఫర్ హుస్సేన్ ఇరిగేషన్ సీనియర్ అసిస్టెంట్ | రవీందర్, ప్లానింగ్ డిపార్ట్‌మెంట్ డివిజనల్ డిప్యూటీ స్టాటిస్టికల్ ఆఫీసర్, ఆర్మూర్ | సునీల్, ఐఅండ్ పీఆర్ రికార్డ్ అసిస్టెంట్ | వెంకటేష్, సూపరింటెండెంట్ సర్వే అండ్ లాండ్ రికార్డ్స్



వెంకటేశ్వర్, నిజామాబాద్ ఏసీపీ | రమేష్, సీసీఎస్ ఏసీపీ నిజామాబాద్ | శ్రీశైలం, సీఎస్‌బీ సీఐ | శ్రీహరి, ఎన్ఐఏ టీం సీఐ | మోహన్, డిచ్‌పల్లి సీఐ | నరహరి, రూరల్ నార్త్ సీఐ | వెంకటేశ్వర్లు, భీంగల్ సీఐ | గోవర్ధన్‌రెడ్డి, ఆర్మూర్ సీఐ | ప్రేమ్‌కుమార్, బోధన్ టౌన్ సీఐ | సురేందర్‌రెడ్డి, సీసీఎస్ సీఐ | రాజశేఖర్, సీసీఎస్ సీఐ | వెంకటేశం, టాస్క్‌ఫోర్స్ సీఐ



జిల్లా సమాఖ్య సభ్యులకు చెక్కును అందజేస్తున్న కలెక్టర్ నారాయణరెడ్డి, జడ్జి సునీత, సీపీ నాగరాజు, డీఆర్‌డీవో చందర్‌నాయక్, మేయర్ నీతూకిరణ్



గోపి, బాల్కొండ ఎస్సై | సందీప్, బోధన్ రూరల్ ఎస్సై | పూర్ణేశ్వర్, నిజామాబాద్ రెండో టౌన్ ఎస్సై | నరేష్, ఇందల్వాయి ఎస్సై



రామకృష్ణ, రెండవ టౌన్ ఏఎస్సై | ప్రేమ్‌కుమార్, పోలీస్ పీఆర్‌వో | హరితారాణి, షీటీమ్ కానిస్టేబుల్ | బి.రవి, హెచ్‌జి



స్త్రీనిధి సభ్యులకు చెక్కును అందజేస్తున్న కలెక్టర్ నారాయణరెడ్డి, జిల్లా జడ్జి సునీత, సీపీ నాగరాజు, డీఆర్‌డీవో చందర్‌నాయక్, మేయర్ నీతూకిరణ్



కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం ఎదుట జెండా వందనం చేస్తున్న పార్టీ నాయకులు..



బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం ఎదుట..



బీజేపీ జిల్లా కార్యాలయం ఎదుట..



మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఆవరణలో..



జిల్లా కోర్టు ఆవరణలో జెండా ఎగురవేసి వందనం చేస్తున్న జిల్లా జడ్జి కుంచాల సునీత, జడ్జిలు, న్యాయవాదులు



అధికారులను పలకరిస్తున్న కలెక్టర్ నారాయణరెడ్డి



విద్యార్థుల నృత్యాలను తిలకిస్తున్న జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు

క్రైం కార్నర్

వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురి మృతి

ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో గురువారం జరిగిన మూడు వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురు మృతిచెందారు. మృతుల్లో ఒకరు మెదక్ జిల్లాకు చెందగా, ఒకరు నిజామాబాద్ జిల్లాకు చెందినవారు ఉన్నారు. మరొకరు గుర్తుతెలియని వ్యక్తి.

మోపెడ్‌ను ఢీకొన్న లారీ ఘటనలో..



లింగం మృతదేహం

భిక్కనూరు: మండల కేంద్రం సమీపంలోని జాతీయ రహదారిపై గురువారం మోపెడ్‌ను ఓ లారీ ఢీకొట్టింది. ఈఘటనలో మెదక్ జిల్లాకు చెందిన ఓ వ్యక్తి మృతిచెందగా మరొకరు గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా.. మెదక్ జిల్లా నిజాంపేట మండలం నార్లపూర్‌కు చెందిన బోంది లింగం(45) తన భార్య లలితతో కలిసి, తన మోపెడ్‌పై గురువారం భిక్కనూరుకు బయలుదేరాడు. భిక్కనూరు చర్చి సమీపంలో వారు జాతీయ రహదారి నుంచి పట్టణంలోకి వస్తుండగా కామారెడ్డి వైపు నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న లారీ, మోపెడ్‌ను ఢీకొట్టింది. ఈ ఘటనలో లింగం అక్కడికక్కడే మృతి చెందగా, లలితకు తీవ్ర గాయలయ్యాయి. స్థానికులు ఆమెను చికిత్స నిమిత్తం కామారెడ్డి ఏరియా ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని, మృత దేహన్ని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ఆస్పత్రికి తరలించినట్లు ఎస్సై వివరించారు.

బైక్‌ను ఢీకొన్న లారీ ఘటనలో..

ఖలీల్‌వాడి: నగర పరిధిలోని సారంగపూర్ వద్ద బైక్‌ను ఓ లారీ ఎదురుగా వచ్చి ఢీకొట్టింది. ఈప్రమాదంలో ఓ యువకుడు మృతిచెందాడు. ఎస్సై సాయికుమార్ గౌడ్ తెలిపిన వివరాలు ఇలా.. ఎడపల్లి మండలం జాన్కంపేట్ గ్రామానికి చెందిన రమేష్ (27) బైక్‌పై సొంతూరికి వెళుతుండగా సారంగపూర్ వద్ద లారీ ఎదురుగా వచ్చి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రమేష్ తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు వెంటనే అతడిని ఆస్పత్రికి తరలిస్తుండగా మృతిచెందారు. మృతుడి కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

రైలు నుంచి పడి గుర్తుతెలియని వ్యక్తి..

ఖలీల్‌వాడి: నిజామాబాద్ రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలోని అర్సపల్లి శివారులో రైలు నుంచి కింద పడి గుర్తుతెలియని ఓ యువకుడు మృతిచెందినట్లు ఎస్సై ప్రణయ్ గురువారం తెలిపారు. యువకుడు రైలులో వెళుతుండగా ప్రమాదం చోటు చేసుకుందని ఆయన పేర్కొన్నారు. మృతుడికి సుమారు 25ఏళ్ల వయసు ఉంటుందన్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. యువకుడి వివరాల కోసం రైల్వే పోలీసులను ఆశ్రయించాలన్నారు.

నిజామాబాద్ వెటర్నరీ ఏడీ ఆత్మహత్య

- మృతుడి స్వస్థలం హన్మకొండ
- పోలీసులకు లభ్యమైన సూసైడ్‌నోట్



శ్రీశైలం మృతదేహం

ఖలీల్‌వాడి: నగర పరిధిలోగల సారంగపూర్ డెయిరీఫాంలోని డిస్ట్రిక్ లైవ్‌స్టాక్ డైయిరీ డెవలప్‌మెంట్ శాఖ కార్యాలయంలో బుధవారం రాత్రి నిజామాబాద్ వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ పెద్దకాసుల శ్రీశైలం(52) ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఎస్సై సాయికుమార్‌గౌడ్ తెలిపిన వివరాలు ఇలా.. శ్రీశైలం హన్మకొండకు చెందినవారు. గత ఏడాది ఆయన వరంగల్ నుంచి నిజామాబాద్‌కు ఏడీగా బదిలీపై వచ్చారు. కొన్ని రోజులుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లు తెలిసింది. ఈక్రమంలో బుధవారం రాత్రి ఆయన హన్మకొండలోని కుటుంబసభ్యులకు ఫోన్ చేసి అందరు మంచిగా ఉండాలని తెలిపారు. తండ్రి మాటల్లో తేడాలు రావడంతో కొడుకులు వెంటనే నిజామాబాద్ వచ్చారు. శ్రీశైలం గదికి గడియ ఉండటంతో తలుపులు తొలిగించి తెరిచేసరికి ఆయన ఉరివేసుకొని ఉన్నారు. ఏడీ చనిపోయే ముందు సూసైడ్‌నోట్ రాసుకున్నట్లు తెలిపారు. ఈ లెటర్‌లో నా చావుకు ఎవరు కారణం కాదని ఏడీ రాసినట్లు తెలిపారు. కానీ సూసైడ్ నోట్‌ను గోప్యంగా ఉంచడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అతడు కుటుంబ కలహాలతో ఆత్మహత్యకు పాల్పడారా? లేదా ఆర్థిక కారణాలు, ఇతర త్ర సంబంధాలతో ఆత్మహత్యకు పాల్పడ్డారా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పోలీసులు కేసు నమోదు చేసుకున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం అంత్యక్రియల నిమిత్తం కుటుంబసభ్యులు హన్మకొండకు తరలించారు.

అనారోగ్యంతో మహిళ..

డిచ్‌పల్లి: మండలంలోని ఘన్‌పూర్ గ్రామంలో ఓ మహిళ అనారోగ్యం కారణంగా ఆత్మహత్యకు పాల్పడింది. ఎస్సై గణేష్ తెలిపిన వివరాలు ఇలా.. గ్రామానికి చెందిన కద్దూరం పోసాని(55) గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతోంది. గురువారం ఆమె జీవితంపై విరక్తి చెంది, ఇంటో దూలానికి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి కుమారుడు సాయికుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.